ప్రకాశం జిల్లా తేది:22.01.2024

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంకే ప్రథమ ప్రాధాన్యత: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్. గారు

ప్రకాశం పోలీసు స్పందన కార్యక్రమంకు 88 ఫిర్యాదులు

ప్రజా పిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం ఎస్పీ గారు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు వారి యొక్క సమస్యల గురించి స్వేచ్ఛగా జిల్లా ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. ఎస్పీ గారు ప్రతి పిర్యాదు గురించి సమగ్రంగా అడిగి తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. స్పందన ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పీ గారు మాట్లాడి, ఆయా ఫిర్యాదులపై చట్ట ప్రకారం వెంటనే విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

ఈ రోజు స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...

నిరుద్యోగైన తనకు కువైట్, కెనడా దేశాల ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి మార్కాపురం టౌన్ కి చెందిన ఎస్.వెంకట శివ అనే వ్యక్తి తన వద్ద రూ.12,83, 144 అకౌంట్ కి, ఫోన్ పే, పేటీఎం లకు ట్రాన్స్ఫర్ చేయించుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడని మార్కాపురం మండలానికి చెందిన ఒక బాధితుడు ఫిర్యాదు.

తనకు తెలియకుండా తన అనుమతి లేకుండా తన ఆధార్, పాన్ కార్డులతో ఎం.రాజేష్ గుప్తా అనే వ్యక్తి *Udyam* రిజిస్ట్రేషన్ చేసి రెయిన్బో ఎక్స్పోర్ట్స్ & స్పోర్ట్స్ కంపెనీపై *MSME* సబ్సిడీ లోన్ పెట్టుకున్నాడని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఒంగోలుకు చెందిన ఓ బాధితుడు ఫిర్యాదు.

ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, *DSB DSP* బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి.శ్రీనివాసరావు, *ICCR* సిఐ దుర్గా ప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు






PRAKASAM
POLICE



